సిఆర్‌జెడ్ పరిధిలో చెరువుల తొలగింపు

ప్రజాశక్తి -మామిడికుదురు

నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలతో మామిడికుదురు మండలం సముద్రతీర గ్రామమైన కరవాకలో సిఆర్‌జెడ్ పరిధిలో చెరువుల తొలగింపు పనులను అధికారులు సోమవారం చేపట్టారు. సముద్రతీరం వెంబడి సిఆర్‌జెడ్ పరిధిలో అక్రమ ఆక్వా సాగు వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతోందని ప్రముఖ పర్యావరణవేత్త, ఎన్‌ఆర్‌ఐ యెనుముల వెంకటపతి రాజా ఎన్‌జిటిని ఆశ్రయించారు. ఎన్‌జిటి తీర్పుతో సిఆర్‌జెడ్ పరిధిలో కరవాకలో 18 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న 13 అక్రమ ఆక్వా చెరువులను గుర్తించిన ఎట్టకేలకు అధికారులు జెసిబి ద్వారా ధ్వంసం చేసేందుకు కార్యాచరణ చేపట్టారు. రాజోలు మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వర్ధన్ ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ జరుగుతుంది. సముద్రం తీరం వెంబడి అక్రమ ఆక్వా చెరువులను ధ్వంసం చేయడంతో పర్యావరణవేత్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎన్‌ఆర్‌ఐ రాజును పలువురు అభినందిస్తున్నారు.

ఉచిత ఇసుక ముసుగులో కాసుల వేట

- కూటమి తమ్ముళ్లకు సహజ వనరుల ఉపాధి
- గతానికీ, ఇప్పటికీ కానరాని తేడా

ప్రజాశక్తి-పి.గన్నవరం

గత వైసిపి ప్రభుత్వంలో ఇసుక అక్రమ తవ్వకాలు ఇష్టారీతిన సాగిపోయి పర్యావరణానికి ముప్పు తెచ్చి పెట్టిందని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సహజ వనరులు (ఇసుక, మట్టి,) అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తామని కూటమి నాయకులు హామీలు గుప్పించారు. ప్రస్తుతం ఉచిత ఇసుక ముసుగులో నదీ తీరం వెంబడి ఎక్కడి పడితే అక్కడ అనుమతులు లేకున్నా రాత్రీ పగలూ యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా జరుగుతుంటే సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. అధికారులు ఎవరికి ఇసుక అవసరమో గుర్తించి వారికి పగటి సమయంలో రవాణా కల్పిస్తే ఉచిత ఇసుక పేరుకు ప్రయోజనం ఉంటుందని రాత్రి సమయాల్లో దళారులు అక్రమంగా ఇసుక రవాణా చేస్తుంటే ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని అంటున్నారు. గత ప్రభుత్వం బాటలోనే కూటమి ప్రభుత్వం నడుస్తోందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

పెదపట్నం లంకలో ఇసుక నిల్వలు

అధికారిక ర్యాంపులు ఎక్కడా లేవు

పి.గన్నవరం నియోజకవర్గంలో నాలుగు మండలాల పరిధిలో అధికారికంగా ఎక్కడా ఇసుక ర్యాంపులకు అనుమతులు లేవని అధికారులు ప్రస్తావిస్తున్నారు. అలా అనుమతులు లేనప్పుడు అక్రమ రవాణా రాత్రీ పగలూ తేడా లేకుండా యథేచ్ఛగా సాగుతుంటే అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. వైనతేయ, వశిష్ట నదీ పాయల మధ్యలో ఇసుక తరలించేందుకు నదీపాయలపై దోపిడీకి రహదారి బాటలు ఏర్పాటు చేస్తున్నా చర్యలు కానరావడం లేదు. పి.గన్నవరం శివారు డిఎస్.పాలెం సమీపం నదీపాయలో గోదావరి మధ్యలో ఇసుక తరలించేందుకు రహదారి బాట ఏర్పాటు చేశారు. గౌతమి నదీపాయలో అయినవిల్లి మండల పరిధిలో పలుచోట్ల నది మధ్యలో ఇసుక రవాణాకు అక్రమ బాటలు వేసేందుకు దళారులు సన్నాహాలు చేస్తున్నారు. పి.గన్నవరం ఆక్విడెక్ట్‌కు 500 మీటర్ల దూరంలో ఎటువంటి తవ్వకాలూ చేపట్టకూడదని నిబంధనలు ఉన్నా వాటిని విస్మరించి ఆక్విడెక్ట్‌కు ఎగువ, దిగువ అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా సాగుతుండడంతో ఆక్విడెక్ట్‌కు ముప్పు పొంచి ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాశర్లపూడి సమీపంలో రైల్వే వంతెన సమీపంలో అక్రమ ఇసుక తవ్వకాలు సాగుతుండడంతో రైల్వే బ్రిడ్జి పిల్లర్లకు, రోడ్డు బ్రిడ్జికి ముప్పు పొంచి ఉందనిచర్చించుకుంటున్నారు. ఇసుక అక్రమ తవ్వకాలలో ఇప్పటికే భూగర్భ జలాలు పూర్తిగా కలుషితమై వాడకానికి కూడా పనికి రాకుండా పోయిన పరిస్థితులు నెలకొన్నాయి.

ప్రభుత్వ లక్ష్యానికి విరుద్ధంగా తవ్వకాలు

గోదావరిలో అధికారికంగా ఇసుక తవ్వకాలకు అనుమతులు తీసుకోవాలి. దానికి భిన్నంగా అనధికారికంగానే అక్రమ రవాణా చేయాలని చర్చించడం ప్రభుత్వ లక్ష్యానికి విరుద్ధంగా ఉంది. కొన్ని గ్రామాలలో వాటాల కోసం ద్వితీయ శ్రేణి నేతల్లో మనస్పర్థలు కూడా పెరుగుతున్నాయి. పెదపట్నంలంకలో రాత్రీ పగలూ తేడా లేకుండా యథేచ్ఛగా అక్రమ రవాణా సాగుతోంది. రాత్రి సమయాల్లో ఇసుక రవాణాతో నిద్ర లేమితో అనారోగ్యం పాలై అవస్థలు పడుతున్నామని ప్రజలు ఆగ్రహం వ్యక్తం

పిగన్నవరం ఆక్విడెక్ట్ సమీపంలో ఇసుక తవ్వకాలు

చేస్తున్నారు. బి.దొడ్డవరం, అప్పనపల్లిలలో యథేచ్ఛగా ఇసుక రవాణా సాగుతోంది. పెదపట్నంలో ఇసుక అక్రమార్కులు నగరం వాసులకు ఇసుక ఇవ్వకపోవడంతో వారు స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ఇసుక అవసరం ఉన్నా లేకపోయినా, గుట్టలు పెట్టి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. భవన నిర్మాణం చేపట్టే లబ్ధిదారులు ఉచిత ఇసుక అధిక మొత్తం చెల్లించి దళారుల వద్ద కొనుగోలు చేసే పరిస్థితులు నెలకొన్నాయి. అంబాజీపేట మండల పరిధి వాకలగరువులో రాత్రి సమయాల్లో ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది. ప్రభుత్వం ఉచిత ఇసుక దళారుల పరం కాకుండా గృహ నిర్మాణ లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుచున్నారు.

ఇసుక ర్యాంపులు కేటాయించలేదు

మండల పరిధిలో అధికారికంగా ఎక్కడా ఇసుక ర్యాంపులు కేటాయించ లేదు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నట్టు ఫిర్యాదులు వస్తే చర్యలు చేపడతాం.

- పి.శ్రీ పల్లవి, తహశీల్దారు, పి.గన్నవరం.

హాస్పిటల్ పనుల నిలిపివేతపై నిరసన

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం ఏరియా హాస్పిటల్ వద్ద సిపిఎం ఆద్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఏరియా హాస్పిటల్ నిర్మాణ పనులు మధ్యలో ఆపివేసిన నాగార్జున కన్స్ట్రక్షన్ కంపెనీపై కఠిన చర్యలు తీసుకోవాలని, హాస్పటల్ నిర్మాణం మరమ్మత్తులు పనులు పూర్తిచేసి ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రమైన అమలాపురం ఏరియా ఆసుపత్రికి వేలాది మంది రోగులు నిరంతరం వస్తున్నారని వారికి సరైన వైద్యం అందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, చిన్నపాటి టెస్టులు చేయాల్సి వచ్చిన కాకినాడ లాంటి ప్రాంతాలకు రిఫర్ చేయాల్సిన దౌర్భాగ్య పరిస్థితులు ఉన్నాయని, మొత్తం హాస్పిటల్ అంతా కలిపి 40 బెడ్స్ మాత్రం అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వంద పడకల హాస్పిటల్‌ను తక్షణం అభివృద్ధి చేసి

ఆసుపత్రి వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు

అందించాలని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌గా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎన్.బలరామ్, జి.దుర్గా ప్రసాద్, టి.నాగ వరలక్ష్మి, నాయకులు తాడి శ్రీరామ్మూర్తి, పొలమూరు శ్రీను, భీమాల శ్రీను, పొలమూరి శ్రీను, లక్ష్మణ్, కె.సత్తిబాబు, టిఎన్‌టియుసి నాయకులు వరవల శివరావ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగంలో నల్ల చట్టాలపై ధర్నా

ప్రజాశక్తి-అమలాపురం

వ్యవసాయ రంగంలోకి స్వేచ్ఛగా కార్పొరేట్లు చొరబడటానికి, మార్కెట్‌ను హస్తగతం చేసుకోడానికి వీలుగా మోడీ ప్రభుత్వం దొడ్డి దారిన నల్ల చట్టాలను అమలు చేసేందుకు ప్రయత్నిస్తోందని ఎస్‌కెఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నల్ల చట్టాల ప్రతులను దహనం చేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రైతు సమన్వయ సమితి నాయకులు కె.సత్తిబాబు, కారెం వెంకటేశ్వరరావు, టి.బలరామ్, జి.దుర్గాప్రసాద్, చెల్లుబోయిన కేశవశెట్టి తదితరులు మాట్లాడారు. నల్ల చట్టానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ప్రధానమంత్రి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని దొడ్డి దారిన మార్కెట్ యార్డులను ప్రైవేటు కార్పొరేట్ కంపెనీలకు అప్పగించాలని చేసే ప్రయత్నాలు విరమించుకోవాలని స్పష్టం చేశారు. నల్ల చట్టాలకు వ్యతిరేకంగా చేపట్టిన పోరాటంలో నిర్బంధంగా రైతు నాయకత్వంపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని, రైతుకు గిట్టుబాటు ధర

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

కల్పించాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, బ్యాంకు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ఎస్‌కెఎం ప్రజాసంఘాల నాయకులు చెల్లుబోయిన కేశవశెట్టి, చెల్లుబోయిన తాతారావు, అఖిలభారత రైతు కూలీ సంఘం ఎఐకెఎంఎస్ జిల్లా నాయకులు వెంటుపల్లి భీమశంకరం, ఐఎఫ్‌టియు నాయకులు చింతా రాజారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తాడి శ్రీరామ్మూర్తి, పొలమూరి శ్రీను, కె.లక్ష్మణ్, కె.గణేష్, పి.శివ, నల్లి బుజ్జిబాబు, వాకపల్లి చిట్టిబాబు పాల్గొన్నారు.

హైస్కూల్‌ను పరిశీలించిన మంత్రి సుభాష్

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురంలోని చింతపల్లి సూరన్న నగర్‌లోని ఇందిరాగాంధీ మున్సిపల్ హైస్కూల్‌ను కార్మిక శాఖ మంత్రి సుభాష్ సోమవారం పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, వంటకాలు రుచి చూశారు. ఈ సందర్భంగా హైస్కూల్ హెచ్‌ఎంకు పలు సూచనలు చేశారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యాబోధన ఉండాలని, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందించాలని అన్నారు. హైస్కూల్లో పచ్చదనం, పరిశుభ్రత, క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్ట్ వారి తల్లిదండ్రులకు తెలిసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణానికి, వంటశాల ఆధునికీకరణకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యా సంవత్సరంలో 75 శాతం హాజరు ఉన్న విద్యార్థులకు తల్లికి వందనం పథకం అమలవుతోందని, విద్యార్థులు మానసికంగా ఒత్తిడికి గురి కాకుండా, మానసిక ఉల్లాసానికి వ్యాయామం, ధ్యానం, ప్రశాంతత దిశగా విద్యాబోధన ఉండాలన్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసు కోవాలన్నారు. పలువురు విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

మధ్యాహ్న భోజనం రుచి చూస్తున్న మంత్రి సుభాష్

సాయం అందిస్తున్న గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు

నిరుపేద కుటుంబానికి గుడ్ సీడ్ సాయం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

చినగాడవిల్లి పంచాయితీ కొత్తచెరువుకు చెందిన మాకే లోవరాజు కుటుంబం తీ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిన వైసిపి అమలాపురం నియోజకవర్గ నాయకుడు, గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. సోమవారం లోవరాజు కుటుంబానికి నిత్యావసర సరుకులు, ఇంటికి అవసర మైన సామగ్రిని లోవరాజు ఇంటి వద్ద గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు నేరేడుమిల్లి శ్రీనివాసరావు, గంటా లక్ష్మీప్రసాద్, పరమట రాజేష్, దోనిపాటి రాంబాబు, పోలినాటి భీమేష్ అందజేశారు. సాయం అందించిన రమణారావుకు లోవరాజు కుటుంబం కతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో మాతా రమాబాయి సంఘ సభ్యులు విప్పర్తి వెంకటలక్ష్మి, సత్యవతి, మేకల బాలమణి, మంగాదేవి, స్వర్ణకుమారి, కాశి లక్ష్మి, లలిత, జ్యోతి, పద్మావతి, లక్ష్మి, గ్రామ పెద్దలు మాకే రాజు, లోవరాజు, తోకల రాంబాబు, మేకల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆలమూరులో రైతులను సత్కరిస్తున్న సర్పంచ్ రాంబాబు

ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

ప్రజాశక్తి-మండపేట, ఆలమూరు

జాతీయ రైతు దినోత్సవ సందర్భంగా స్థానిక సంగమేశ్వర కాలనీ ప్రాథమిక పాఠశాలలో జాతీయ రైతు దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు దేశానికి వెన్నెముక వంటివాడని. అలాంటి రైతును నిర్లక్ష్యం చేయకుండా అందరూ గౌరవించాలని విద్యార్థులకు తెలిపారు. పాఠశాల విద్యార్థులకు రైతు గొప్పదనం తెలియచేసి రైతు యొక్క కష్టం తెలియ పర్చడానికి పాఠశాలకు కొద్ది దూరంలో ఉన్న పొలాలకు తీసుకువెళ్లారు. రైతుల కష్టాన్ని కళ్లారా చూపించారు. హెచ్‌ఎం ముత్యాల మాణిక్యాంబ, ఉపాధ్యాయులు చిట్టూరి వెంకట శ్రీధర్ పాల్గొన్నారు.

ఆలమూరు రైతులు దేశానికి వెన్నెముక వంటి వారని సర్పంచ్ గుణ్ణం రాంబాబు అన్నారు. గుమ్మిలేరులో జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత గ్రామంలో ఉన్న పలువురు రైతులను ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఉత్పత్తిదారులుగా ఏర్పడి ప్రభుత్వ సహాయ సహకారాలతో ఆర్థికంగా అభివద్ధి చెందాలన్నారు. ప్రకతి వ్యవసాయ ప్రాధాన్యతను వివరించి, ప్రకతి వైపరీత్యాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఇరుపునేడి పట్టాభి, రెడ్డి నారాయణరావు, యార్లగడ్డ వీర్రాజు, రెడ్డి పట్టాభిరామయ్య, గడ్డం వాసు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సుల లక్ష్యాన్ని నెరవేర్చాలి

పలుచోట్ల సోమవారం గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహించారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

పి.గన్నవరం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవిన్యూ సదస్సుల ద్వారా భూ వివాద సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదేశించారు. సోమవారం నరేంద్రపురం సర్పంచ్ బీర వెంకమాంబ బాబూజీ అధ్యక్షతన నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రెవెన్యూ వివాదాలు పరిష్కరించడంలో బాధ్యతారాహిత్యాన్ని ఎట్టి పరిస్థితులల్లోనూ సహించేది లేదని అధికారులను హెచ్చరించారు. అధికారులు సిబ్బంది ఆలోచన ధోరణి మార్చుకుని అంకితభావాన్ని ఆచరణలో పెట్టడం ద్వారా సదస్సుల లక్ష్యాన్ని నెరవేర్చాలని స్పష్టం చేశారు. రెవెన్యూ సదస్సుల లక్ష్యాన్ని అర్థం చేసుకుని నిర్లక్ష్యానికి తావు లేకుండా రెవిన్యూ సిబ్బంది అంకితభావంతో పనిచేయాలన్నారు. తహశీల్దార్లు, ఆర్‌డిఒలు వీలున్నంత వరకు భూ తగాదాలు అక్కడికక్కడే పరిష్కరించాలని, పరిష్కారం కాని వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి నిర్దేశిత ప్రొసీజర్ ప్రకారం పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం తహశీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, విఆర్‌ఒ మండల సర్వేయర్, రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ ప్రతినిధితో పాటు అవసరం మేరకు అటవీ, దేవాదాయశాఖ అధికారులు సదస్సులకు హాజరై అందిన సమస్యలను సాధ్యమైనంత వరకు ఆదేరోజు పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలకు చెక్ పెడుతూ శాశ్వత పరిష్కారం అందించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు. గ్రామసభ వద్ద ఏర్పాటు చేసిన అర్జీల నమోదు కౌంటర్, రెవెన్యూ రికార్డుల కౌంటర్, రెవెన్యూ శాశ్వత రికార్డుల కౌంటర్లను కలెక్టర్ పరిశీలించారు. గ్రామ సభలో భూ సమస్యలపై వచ్చిన అర్జీలను స్వీకరించారు. పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజల నుంచి వస్తున్న వినతుల్లో ఎక్కువ భాగం భూ సమస్య లేనని కావున ప్రతి ఒక్కరూ తమ భూముల రికా ర్డులను ఒకసారి పరిశీలించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టిందన్నారు. దీర్ఘకాలంగా అపరిష్కతంగా ఉన్న భూసమస్యలు, వివాదాల పరిష్కారమే అజెండాగా రెవెన్యూ సదస్సులు నిర్వహించాలన్నారు. రెవెన్యూ సదస్సుల్లో పూర్తిస్థాయిలో భాగస్వామ్యులు కావాలన్నారు. గ్రామాలలోని భూవివాదాల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. సదస్సుల్లో ప్రజలు, ప్రభుత్వ అధికారులు పూర్తిస్థాయిలో భాగస్వాములైతేనే సమస్యలకు నిజమైన పరిష్కారం లభిస్తుందన్నారు. కోర్టు కేసుల వివాదాలు మినహా మిగిలిన భూ వివాదాలకు అక్కడికక్కడే పరిష్కారం చూపాలని తెలిపారు. అధికారులు, గ్రామ పెద్దల సమక్షంలో సరిహద్దు విస్తీర్ణం తగాదాలను సెటిల్ చేసే ప్రయత్నం చేయాలన్నారు. ఇంటి పట్టాలపై కూడా విచారణ ఉంటుందన్నారు. గ్రామం వారీగా ఇంటి పట్టాల లబ్ధిదారుల జాబితాను బయటపెట్టి అసలైనవారు ఎవరో, అనర్హులు ఎవరో అక్కడికక్కడే ధ్రువీకరించాలన్నారు. ఆర్‌డిఒ పి.శ్రీకర్, తహశీల్దారు పి.శ్రీపల్లవి, ఆర్‌ఐ వి.డాంగీ (వర్మ) ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం రైతు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తోందని తహశీల్దార్ పి.చిన్నారావు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన కపిలేశ్వరపురం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ సాకా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన రెవెన్యూ గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సదస్సుల ద్వారా భూ సమస్యలు, సర్వే సమస్యలు, భూ వివాదాలు, తదితర సమస్యలపై రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు తెలిపారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శివ చక్రవర్తి, ఆర్‌ఐ అజ్జమ్మ, విఆర్‌ఒలు విన్నేటి రామకృష్ణ, సాకా సత్యనారాయణ, జి.ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

అమలాపురం రూరల్ బండారులంక గ్రామపంచాయతీ వద్ద సోమవారం సర్పంచ్ పెనుమాల సునీత అధ్యక్షతన రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దారు అశోక్ మాట్లాడారు. గ్రామాల్లోని భూ సమస్యలను పరిష్కరించడానికి ఈ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి చింత శంకరమూర్తి, కార్యదర్శి శ్రీనివాస్, విఆర్‌ఒలు బేతాళ స్వామి, రాంబాబు, ప్రకాష్ పాల్గొన్నారు.

అమలాపురం రూరల్‌లో..

పి.గన్నవరం సదస్సులో అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ మహేష్ కుమార్

కార్టూ'నిజం'



అర్జీలను రీ ఓపెన్ లేకుండా పరిష్కరించాలి

ప్రజాశక్తి-అమలాపురం

ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీలను రీ ఓపెన్‌కు ఆస్కారం లేకుండా పూర్తి నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధికారులకు స్పష్టం చేశారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి భవన్‌లో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో కలెక్టర్ మహేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, డిఆర్‌డిఎ పీడీ డాక్టర్ వి.శివశంకర్ ప్రసాద్, డ్వామా పీడీ ఎస్.మధుసూదన్ ప్రజల నుంచి 210 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మహేష్ కుమార్ ప్రసంగిస్తూ అధికారులు బాధ్యతగా పని చేస్తూ ప్రతి సమస్యకూ పరిష్కారం చూపాలని హితవు పలికారు. వివిధ సమస్యలపై ప్రజల నుంచి వస్తున్న అర్జీల పరిష్కారంపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని సూచించారు. ప్రజా అర్జీల పరిష్కారంలో జాప్యాలకు ఏమాత్రం ఆస్కారం లేకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. అందిన సమస్యలకు పరిష్కార చర్యల ద్వారా ప్రజా సంతప్తిని మరింత మెరుగు పరచాలని సూచించారు. ఆర్థికపరమైన సమస్యలు మినహా, ఆర్థికేతర సమస్యలన్నింటికీ వంద శాతం పరిష్కారం చూపాలన్నారు. ప్రజా ప్రతినిధుల నుంచి వచ్చిన సమస్యలను కూడా పరిగణనలోకి తీసుకొని పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల నుంచి నిబంధనలకు అనుగుణంగా స్వీకరించిన ప్రతి సమస్యా పరిష్కారం కావాలని దీనిలో ఏమాత్రం రాజీ పడేది లేదని, అర్జీల పరిష్కారంలో బాధ్యతారాహిత్యాన్ని సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. అర్జీలను తూతూ మంత్రంగా కాకుండా పక్కాగా నాణ్యతతో పరిష్కరించాలని, ఒక వేళ పరిష్కారానికి నోచుకోకపోతే అందుకు గల కారణాలు కూడా స్పష్టంగా అర్జీదారులకు తెలియజేయాలన్నారు. అర్జీల పరిష్కారంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా సుపరిపాలనే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారం ద్వారా పౌరులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. పిజిఆర్ఎస్ విభాగంలో రిసెప్షన్, ఇన్ఫర్మేషన్ కౌంటర్, రిజిస్ట్రేషన్ కౌంటర్లతోపాటు ప్రత్యేకంగా వికలాంగులు, వృద్ధుల సమస్యలను పరిష్కరించేందుకు వారి వద్దకే స్వయంగా వెళ్లి సమస్యను అడిగి తెలుసుకుని పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.

స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్‌ఒ ఎం.దుర్గారావు దొర, డిసిహెచ్‌ఎస్ కార్తీక్, జిల్లా వ్యవసాయాధికారి బోసు బాబు, పి.ప్రసాద్, బివి.రమణ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ టి.నాగలక్ష్మి ఎల్‌డిఎం కేశవ వర్మ, జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం బాషా, జిల్లా సహకార అధికారి ఎస్.మురళీకృష్ణ, పాల్గొన్నారు.

పోటీల్లో విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న హెచ్ఎం, ఎంఇఒ

ఆదర్శనీయుడు శ్రీనివాస రామానుజన్

ప్రజాశక్తి -మామిడికుదురు

గణిత క్షేత్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ అందరికీ ఆదర్శనీయుడని విశ్రాంత డిఇఒ మైలవరపు రవీంద్రనాథ్ అన్నారు. మామిడికుదురు హైస్కూల్లో సోమవారం హెచ్‌ఎం సిహెచ్.నిరంజని అధ్యక్షతన జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన తదితర పోటీలను నిర్వహించారు. విజేతలకు దాత ఎన్నారై నైనాల శ్రీనివాస్ అందించిన రూ.25 వేల విరాళంతో సమకూర్చిన బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎంసి చైర్మన్ వేగి శ్రీనివాస్, దాత తండ్రి నయనాల తమ్మారావు, ఎంఇఒ పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

గంజాయి విక్రేత అరెస్ట్

ప్రజాశక్తి - ఆలమూరు

మండల కేంద్రంలో గంజాయి విక్రయిస్తున్న ఒక వ్యక్తిని అరెస్ట్ చేసినట్టు ఎస్ఐ ఎం.అశోక్ తెలిపారు. మండల కేంద్రానికి చెందిన బాడితిపోయిన గణేష్ గంజాయి తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో గోదావరి ఏటిగుట్టు వద్ద సోమవారం అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. అతడి వద్ద నుంచి 470 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు.

గ్రావెల్ తరలిస్తున్న ట్రాక్టర్ స్వాధీనం

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలోని చందుర్తి గ్రామంలో పుష్కర కాలువ గట్టు నుంచి మట్టిని అక్రమంగా తరలిస్తున్న గ్రావెల్ ట్రాక్టర్‌ను ఆదివారం రాత్రి రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సీతంపేటకు చెందిన ట్రాక్టర్‌గా అధికారులు గుర్తించారు. ట్రాక్టర్‌ను స్థానిక పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు. గనుల శాఖకు అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

రోడ్డు మరమ్మతు పనుల పరిశీలన

ప్రజాశక్తి-రావులపాలెం

నియోజకవర్గంలో రోడ్డు మరమ్మత్తు పనులన్నీ పూర్తి చేసి ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు అన్నారు. మండల పరిధిలోని ముమ్మిడివరప్పాడు జాతీయ రహదారి నుంచి వెళ్లే రోడ్డు మరమ్మతు పనులను సోమవారం ఎంఎల్‌ఎ బండారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ సంక్రాంతి పండగ నాటికి గుంతలు లేని రోడ్లు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. నియోజకవర్గంలో చేపట్టిన రోడ్డు మరమత్తుల పనులన్నీ పూర్తి చేసి సౌకర్యవంతమైన ప్రయాణాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని ఎంఎల్‌ఎ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, కంఠంశెట్టి శ్రీనివాసు, రోడ్లు భవనాలు శాఖ అధికారులు పాల్గొన్నారు.

సిద్ధార్థలో రామానుజన్ జయంతి

ప్రజాశక్తి - ఆలమూరు

మండల కేంద్రంలోని శ్రీసిద్ధార్థ పాఠశాలలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకల్లో భాగంగా డైరెక్టర్ కె.ముల్లారావు ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గణిత శాస్త్ర అభివృద్ధికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. విద్యార్థులు చిన్నతనం నుంచి గణితంపై అభిరుచి అలవాటు చేసుకుని నిష్ణాతులు కావాలన్నారు. అనంతరం గణిత శాస్త్ర ఎగ్జిబిషన్ డైరెక్టర్ మల్లారావు ప్రారంభించారు.

పాఠశాలల్లో నిబంధనలు, సమయపాలన పాటించాలి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

జిల్లాలోని ప్రైవేటు యాజమాన్య పాఠశాలలన్ని ప్రభుత్వ నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీం బాషా సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ యాజమాన్య పాఠశాలలు తరగతుల నిర్వహణలో ప్రభుత్వ ఆదేశాలను తప్పనిసరిగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యాజమాన్య పాఠశాలలు అకడమిక్ క్యాలండర్ ప్రకారం విధిగా సమయ పాలన పాటించాలని తెలిపారు. కేవలం పదో తరగతి విద్యార్థులకు మాత్రమే ప్రత్యేక తరగతులు నిర్వహించుకునే వెసులుబాటు ఉందన్నారు. టైమ్ టేబుల్ ప్రకారం విద్యార్థులకు స్వల్ప విరామ సమయాలు, మధ్యాహ్న భోజనం సమయాలు ఖచ్చితంగా అమలు చేయాలని, విరామ సమయంలో విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు, టాయిలెట్ సదుపాయాలు తప్పక కల్పించాలని, టైమ్ టేబుల్ ప్రకారం విద్యార్థులకు కేటాయించిన ఆట సమయాన్ని విధిగా పాటించాలని సూచించారు.

మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం మండలంలోని ఉండూరులో సోమవారం మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. బేతెస్థ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు అందజేశారు. పేద, మధ్యతరగతి మహిళలకు, వితంతువులకు ఆరు నెలలు పాటు ఉచితంగా శిక్షణ ఇచ్చి అనంతరం వారిలో 12 మంది మహిళలకు ఉచితంగా వీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు కొప్పిశెట్టి రాజ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఒక గ్రామంలో ఇలాంటి ఉచిత శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి చక్కపల్లి రామకృష్ణ, కోశాధికారి మానుపాటి ప్రసాద్, టీచర్ బల్లిపాటి సుశీల పాల్గొన్నారు.

పిజిఆర్‌ఎస్‌కు అధికారులు విధిగా హాజరవ్వాలి

ప్రజాశక్తి-అల్లవరం

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నూతన మార్గదర్శకాలపై పిజిఆర్ఎస్ మండల నోడల్ అధికారి, ఎంపిడిఒ బి.కృష్ణమోహన్ మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు సోమవారం అవగాహన కల్పించారు. ఎంపిడిఒ కార్యాలయంలో పిజిఆర్‌ఎస్‌కు ప్రత్యేక హెల్ప్ డెస్క్ సిబ్బందితో ఏర్పాటు చేశామని, ప్రతి సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి విధిగా అన్ని శాఖల అధికారులు హాజరై అర్జీదారుల సమస్యల పరిష్కార మార్గాలపై దృష్టి సారించాలన్నారు. గ్రామాల్లో విస్తృత ప్రచారం ద్వారా ప్రజల్లో చిన్న సమస్యలకు జిల్లా కేంద్రం వరకు వెళ్లకుండా స్థానికంగా అర్జీలు ఇచ్చి పరిష్కారం పొందవచ్చనే అవగాహన కల్పించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ బి.కృష్ణమోహన్, ఎఇ ఫకీర్, ఇఒపిఆర్‌డి యు.నాగేంద్ర అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

హెల్త్ అసిస్టెంట్లను విధుల్లోకి తీసుకోవాలి

ప్రజాశక్తి - ఆలమూరు

గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఏళ్ల తరబడి పని చేయించుకుని అర్ధాంతరంగా తొలగించిన హెల్త్ అసిస్టెంట్లను తిరిగి ప్రభుత్వం విధుల్లోకి తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది డిమాండ్ చేశారు. మండలంలోని పెదపళ్ల, చొప్పెల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆవరణలో హెల్త్ అసిస్టెంట్లు సోమవారం బారీ ర్యాలీ నిర్వహించారు. హెల్త్ అసిస్టెంట్లకు సంఘీభావంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న అధికారులు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్‌ఎంలు ర్యాలీలో పాల్గొన్నారు. హెల్త్ అసిస్టెంట్ల పోరాటానికి తమ మద్దతు ఉంటుందంటూ భరోసా ఇచ్చారు. అనంతరం వైద్యాధికారి డి.సాయికిషోర్‌కు వినతిపత్రం అందజేశారు. 22 ఏళ్లుగా పేద ప్రజలకు వైద్య ఆరోగ్య సేవలను అందించిన హెల్త్ అసిస్టెంట్లను రాత్రికి రాత్రి ఒక కలం పోటుతో తొలగించడం ప్రభుత్వానికి తగదంటూ హెల్త్ అసిస్టెంట్లు ఆవేదన వ్యక్తం చేశారు.

ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, సమాఖ్య సభ్యులు

ఘనంగా వినియోగదారుల దినోత్సవం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా సోమవారం గొల్లవిల్లి, భీమనపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాలల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో వినియోగదారుల సమాఖ్య సభ్యులు న్యాయవాది, విశ్రాంత పిఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ అద్దంకి అమరేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని వినియోగదారుల హక్కుల గురించి వివరించారు. ఈ కార్యక్రమాలలో ఎస్ఎంసి చైర్మన్ వాలా సత్యనారాయణ, మండల విద్యాశాఖ అధికారులు కె.కిరణ్‌బాబు, ఎస్.సత్యకృష్ణ, పాఠశాలల హెచ్‌ఎంలు వైఎస్ఎన్.మూర్తి, ఎన్.సత్యనారాయణ పాల్గొన్నారు.

హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి-రావులపాలెం

ప్రతి ఒక్కరూ హెచ్ఐవిపై అవగాహన కలిగి ఉండాలని ఆర్‌టిసి డిపో మేనేజర్ కెడిఎంఎస్ కుమార్, జిల్లా లెప్రసీ ఎయిడ్స్ టిపి అధికారి డాక్టర్ భరతలక్ష్మి పేర్కొన్నారు. స్థానిక ఆర్‌టిసి డిపో వద్ద సోమవారం జిల్లా ఎయిడ్స్ నియంత్రణ నివారణ సంస్థ హెచ్ఐవిపై ప్రచారంలో డిపో మేనేజర్ కెడిఎంఎస్ కుమార్, డాక్టర్ భరతలక్ష్మి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ సంబంధించి సమాచారాన్ని ఐఇసి స్టాల్ ద్వారా కరపత్రాలను అందిస్తామని తెలిపారు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ సంస్థ హెచ్ఐవిపై విస్తృత ప్రచారం చేయడంలో భాగంగా జిల్లాలో అమలాపురం, రామచంద్రపురం, రావులపాలెంలో హెచ్ఐవికి సంబంధించి ఐఇసి స్టాల్‌ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఆర్‌టిసి కాంప్లెక్స్‌లో సోమవారం నుంచి శనివారం వరకు హెచ్ఐవి ఎయిడ్స్ సమాచారం తెలుసుకుని పరీక్షలకు ప్రతి గవర్నమెంట్ హాస్పిటల్‌లో ఉచిత హెచ్ఐవి పరీక్షలు చేసి నిర్ధారణ అయితే వారికి ఉచిత మందులు జీవితకాలం అందించే విధంగా ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డిపోమేనేజర్ ఎంవిఎన్ఎస్.అచ్యుతాంబ, ఐసిటిసి కౌన్సిలర్ ఎం.దుర్గాప్రసాద్, ల్యాబ్ టెక్నీషియన్ ఎ.వెంకటరత్నం, జెకెడబ్ల్యూఎస్ ప్రోగ్రాం మేనేజర్ జి.శ్రీను, కె.వెంకటరమణి, కె.సత్యనారాయణ, మహేంద్రవర్మ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఆర్టిసి డిపో మేనేజర్ కెడిఎంఎస్ కుమార్

డిసి చైర్మన్ గోపాలస్వామికి అభినందన

ప్రజాశక్తి - ఆలమూరు

మండల డిస్ట్రిబ్యూటరీ కమిటీ(డిసి) చైర్మన్ మెర్ల గోపాల స్వామిని మండలంలోని చొప్పెల్లలో స్థానిక ఇటుక బట్టీ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం అభినందించి, ఘనంగా సన్మానించారు. ముందుగా యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు తోరాటి రాంబాబు, సుఖమల్ల ఆది పట్టాభి రామన్న, కార్యవర్గ సభ్యులు కలసి మెర్లకు సాలువా కప్పి, పూలదండతో అలంకరించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా గోపాలస్వామి మాట్లాడుతూ ప్రస్తుతం బట్టీ పరిశ్రమ పూర్తిగా నష్టాలలో కూరుకు పోయిందన్నారు. ఈ విషయాన్ని ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు దృష్టికి తీసుకెళ్లి బట్టీ యూనియన్‌కు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాజీ అధ్యక్షుడు తోరాటి రాంబాబు, తోరాటి సత్తిబాబు, ఎంపిపి మాజీ ఉపాధ్యక్షుడు జాంపోలు వెంకట్రావు, గంధం వెంకన్న, మద్దిరెడ్డి బాల, అబ్బిశెట్టి కృష్ణ, వాసన ప్రసాద్, గానుగుల నాగు, తోరాటి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

గోపాలస్వామిని సత్కరిస్తున్న రాంబాబు, రాముడు

పుస్తకాలను ఆవిష్కరిస్తున్న ఎంఇఒ అప్పాజీ

ఆధునిక వేమన శతకం పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి - ఆలమూరు

ప్రముఖ ప్రచురణకర్త తురగా కృష్ణ కుమార్ సోమవారం చింతలూరు ప్రాథమిక పాఠశాల, ఆలమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఆధునిక వేమన శతకం, శిష్య శతకం పుస్తకాలను విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందడానికి శతక సాహిత్యం ఎంతగానో తోడ్పడుతుందని తురగా కృష్ణకుమార్ అన్నారు. నేటి విద్యార్థులు మాతృభాషకు దూరం అవ్వడం వల్ల నైతిక విలువలతో కూడిన విద్య అందడం గగనమవుతోందన్నారు. పుస్తకాలను ప్రచురించడంతోపాటు పుస్తక విజ్ఞానం విద్యార్థులందరికీ చేరాలనే సదాశయంతో ప్రాథమిక పాఠశాల, హైస్కూల్ విద్యార్థులకు అందించడం తురగా కృష్ణకుమార్ గొప్పదనానికి నిదర్శనమని ఎంఇఒ భమిడిపాటి అప్పాజీ అన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

ప్రజాశక్తి-కాట్రేనికోన, పి.గన్నవరం

మండలంలోని ప్రధాన వ్యాపార దుకాణాల వద్ద, బిజినెస్ సెంటర్స్‌లో నిర్వాహకులు సిసి కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ వి.అవినాష్ వ్యాపారస్తులకు సూచించారు. సోమవారం కాట్రేనికోనలో ఆయన షాపు నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొంగతనాలు అరికట్టడానికి దుకాణాల వద్ద సిసి కెమెరాలు ఉపయోగ పడతాయన్నారు. జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల సూచనలతో పోలీసు సిబ్బందితో కలిసి వర్తకులకు సిసి కెమెరాల ఏర్పాటుపై అవగాహన సమావేశం నిర్వహించారు.

పి.గన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న చిన్న చిన్న దొంగతనాలు,. నేరాల నివారణకు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ బి.శివకృష్ణ సూచించారు. వర్తక సంఘ సభ్యులకు సోమవారం సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. ఒంటరిగా ఉన్న యజమానులు కుటుంబ సమేతంగా ఊరు వెళ్లేటప్పుడు ముందుగా పోలీసువారికి సమాచారం ఇవ్వాలని సూచించారు. నేరాల నివారణకు వ్యాపారస్తులు, ప్రజలు సహకరించాలన్నారు.

పుస్తకాలను ఆవిష్కరిస్తున్న ఎంఇఒ అప్పాజీ

కవిశ్రీ నీలంకు పలువురి ఘన నివాళి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

కవిశ్రీ నీలం అంబేద్కర్ భావజాల వ్యాప్తికి జీవితాంతం కృషి చేసిన మహనీయుడు అని పలువురు కొనియాడారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బుద్ధ పార్కు అవరణలో కవిశ్రీ నీలం 8వ వర్ధంతి కార్యక్రమం సోమవారం చీకురుమిల్లి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. తొలుత అంబేద్కర్, కవిశ్రీ నీలం చిత్రపటాలకు మట్టా వెంకట్రావ్, ఆశీర్వాదం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ కవిశ్రీ నీలం అంబేద్కర్ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి తన జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నతుడు అని కొనియాడారు. ఆయన సాహిత్యం ద్వారా అనేక దళిత ఉద్యమాలకు ఊపిరి పోసారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దడాల రామకృష్ణ, దాసరి వెంకటరమణ, పంతగడి నరసింహమూర్తి, వడ్డి నాగేశ్వరరావు, దేవరపల్లి ఏడుకొండలు పాల్గొన్నారు.

వైసిపి పోరుబాట పోస్టర్స్ ఆవిష్కరణ

విద్యుత్ ఛార్జీల పెంపుపై ఈ నెల 27న వైసిపి చేపట్టిన పోరుబాట ఆందోళనకు సంబంధించి పోస్టర్‌లను సోమవారం పలుచోట్ల ఆవిష్కరించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

అమలాపురం రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల పెంపునకు నిరసనగా ఈ నెల 27న ఈదరపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద వైసిపి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్టు పార్టీ నాయకులు తెలిపారు. మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ ఇంటివద్ద సోమవారం పోరుబాట పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే ప్రజలపై రూ.15,485 కోట్ల భారం మోపిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సిలు కుడుపూడి సూర్యనారాయణరావు, బొమ్మి ఇజ్రాయిల్, మాజీ ఎంపీ చింతా అనురాధ, వైసిపి నాయకులు చెల్లుబోయిన శ్రీనివాసరావు. కుడుపూడి బాబు, పందిరి శ్రీహరి, గుత్తుల చిరంజీవి, మట్టపర్తి నాగేంద్ర, కుడుపూడి త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేటలో గొల్లపల్లి డేవిడ్ రాజు ఇంటి వద్ద మాజీ ఎంఎల్‌ఎ చిర్ల జగ్గిరెడ్డి పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 6 నెలల ముందు చంద్రబాబు కరెంట్ బిల్లులు పెంచం అని చెప్పి ఇప్పుడు యూజర్ ఛార్జెస్ అని బిల్లును పెంచటం సరికాదు అన్నారు. అబద్ధపు వాగ్దానాలు చేసి ప్రజలతో ఓట్లు వెయ్యించుకుని ఇప్పుడు ప్రజలను హింసిస్తున్నారని అన్నారు. 27వ తేదీన కరెంట్ బిల్లుల మీద జరగబోయే కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు అందరూ రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మార్గన గంగాధర్ రావు, జెడ్‌పిటిసి గూడపాటి రమాదేవి, మండల కన్వీనర్ ముత్యాల వీరభద్రరావు, ముసునూరి వెంకటేశ్వరరావు, సర్పంచ్ రెడ్డిచంటి పాల్గొన్నారు.

మామిడికుదురు పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ ఛార్జీల పెంపుపై పోరుబాట చేపట్టామని వైసిపి రాజోలు నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు తెలిపారు. మామిడికుదురులో జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు కటకంశెట్టి ఆదిత్య ఇంటి వద్ద సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 27న మలికిపురంలో భారీ ఎత్తున ధర్నా నిర్వహిస్తామన్నారు ఈ నిరసన కార్యక్రమానికి పార్టీ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ధర్నాకు అనుమతి కోరుతూ కొత్తపేట డిఎస్‌పి గోవిందరావుకు వినతి పత్రం అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో రాజోలు మండల శాఖ అధ్యక్షులు కట్టా శ్రీనివాస్, నెడ్ క్యాప్ మాజీ డైరెక్టర్ పాటి శివకుమార్, సూరిశెట్టి బాబి పాల్గొన్నారు.

అమలాపురంలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న వైసిపి నాయకులు

రావులపాలెంలో డిఎస్‌పికి వినతిపత్రం అందిస్తున్న గొల్లపల్లి సూర్యారావు

బ్లడ్ బ్యాంక్ భవన నిర్మాణానికి సాయంపై వినతి

ప్రజాశక్తి-కొత్తపేట

కొత్తపేటలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించనున్న బ్లడ్ బ్యాంక్ స్టోరేజ్ భవన నిర్మాణానికి సహకారం అందించాలని కొత్తపేట ఆర్‌డిఒ పి.శ్రీకర్‌ను జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నారాయణరావు కోరారు. కొత్తపేట ఆర్‌డిఒ కార్యాలయంలో సభ్యులతో కలిసి ఆర్‌డిఒను కలిసిన చైర్మన్ నారాయణరావు దాతల సహకారంతో బ్లడ్ బ్యాంక్ స్టోరేజీ భవన నిర్మాణం తలపెట్టగా ప్రభుత్వ నిధులు మంజూరు చేసినట్టు ఆర్‌డిఒకు వివరించారు. దీనిపై ఆర్‌డిఒ స్పందించి తన పూర్తి సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. సత్తిరాజు, ఆదిత్య కిరణ్, సభ్యులు గుబ్బల మూర్తి, తమ్మన సాయిప్రసాద్, గమిడి శ్రీను, భీమేశ్వరరావు, మట్టా బాలు పాల్గొన్నారు.

చెముడులంక హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ఆలమూరు

చెముడులంక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ఆటల పోటీల్లో అత్యంత ప్రతిభ కనపరిచినట్టు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ దండే సత్తిబాబు, హెచ్ఎం శివరామ్‌కుమార్ తెలిపారు. ఇటీవల కడపలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి తంగ్‌తా మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో ఎస్విఎస్ఎస్ పవన్ కుమార్, టిడిఎస్ మణికంఠ, ఎస్.జాన్ రూపేష్, ఎఎంఎస్ఆర్ఎస్ దుర్గబాబు అత్యంత ప్రతిభ కనబరిచారన్నారు. జనవరిలో ఢిల్లీలో జరగబోయే జాతీయస్థాయి పోటీలకు వారు ఎంపికయ్యారన్నారు. దీంతో మాజీ సర్పంచ్ నాగిరెడ్డి వెంకటరత్నం, మాజీ ఎంపిటిసి నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, స్కూల్ కమిటీ చైర్మన్ నాగిరెడ్డి రాము, నేతలు నాగిరెడ్డి సత్యానందం, హెచ్ఎం శివరామ్‌కుమార్ పీడీ సత్తిబాబును ఘనంగా సత్కరించారు.

సాయం అందిస్తున్న మాజీ జెడ్‌పిటిసి అన్నపూర్ణ

అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-అయినవిల్లి

చింతనలంకలో అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు అమలాపురం పట్టణానికి చెందిన శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ కెవిఆర్‌ఎన్.నరసింహారావు సమకూర్చిన దుస్తులను, ఆర్థిక సాయం మాజీ జెడ్‌పిటిసి గంగుమళ్ళ కాశీ అన్నపూర్ణ అందించారు. అన్నపూర్ణ మాట్లాడుతూ సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలన్నది పాఠ్యాంశంలో భాగంగా శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాల యాజమాన్యం సేవల ద్వారా నిరూపిస్తున్నారని ప్రశంసించారు. కొన్నేళ్లుగా ఈ మండలంలో వరద, కరోనా బాధితులకు ఆహారం పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. సంస్థలే కాక వ్యక్తులు కూడా సమాజంలో పట్ల ప్రమాద బాధితుల పట్ల బాధ్యతగా అండగా నిలవాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో సేవా రత్న కరాటం ప్రవీణ్, ప్రిన్సిపల్ కె.మనోహర్, యాలంగి వరప్రసాద్, చోడే జాన్‌పాల్, సూరజ్, కె.శ్రావణ్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్ పడిపోయినవి

చింతపల్లి వెంకటరమణS/o.సత్యన్నారాయణ అను నేను ది.20-12-2024 సంIIతేదీన పొన్నాడ నుండి నాగులాపల్లి జిరాక్స్ నిమిత్తం వెళుతుండగా దారి మార్గంలో **ది.25-03-2024** సంII తేదిన చింతపల్లి నూకిరెడ్డి గారు నా పేరున పిఠాపురం సుIIరిIIవారి ఆఫీసు నందు డాక్యుమెంట్ **నెం.522/2004** గా రిజిష్ట్రీ కాబడిన ఒరిజినల్ గిఫ్ట్ డీడ్ పడిపోయినది. ఎంత వెతికినను కనిపించలేదు. కావున ఒరిజినల్ డాక్యుమెంట్ ఎవరికైన దొరికిన ఎడల ఈ క్రింది చిరునామాకు అందజేసిన ఎడల తగు బహుమతి ఇవ్వబడును.

చింతపల్లి వెంకటరమణ
సెల్ : 9866182966

పాస్‌పోర్టు పోయినది

డాII B.R.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అయినవిల్లి మండలం, చింతనలంక గ్రామం, D.No. 3-176, మసీద్‌సెంటర్‌కి చెందిన షేక్ సుభాన్ S/o బాబ్జీ షేక్ అను నా యొక్క No. R5900619 నెంబరు గల ఒరిజినల్ పాస్‌పోర్టు ఇంటి దగ్గర నుండి జిరాక్స్ నిమిత్తం ముక్తేశ్వరం సెంటర్‌కి వెళ్లి వస్తుండగా పడిపోయినది. దొరికినవారు ఈ సెల్ నెంబర్‌కు తెలియజేయగలరు.
Cell: 80741 17303.

మహారాజశ్రీ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No.8/2018

Between:-
శ్యామల మురళి మరియు 1 వగైరాలు ...**వాదులు**
మరియు
జంపన అనిత మరియు 2 వగైరాలు ...**ప్రతివాదులు**
To.
2వ ప్రతివాది: సబ్బెళ్ల రత్నారెడ్డిS/o.సత్తిరెడ్డి, హిందూ,34సంIIలు.డోర్‌నెం. 24-28/4-14, గణపతిరావు వీధి, గాంధీనగరం, దుర్గాపురం, విజయవాడ అర్బన్, కృష్ణజిల్లా.

పై నెంబరు దావా గ్రంథంలో 2వ ప్రతివాది అయిన మీకు మహారాజశ్రీ పై కోర్టు వారు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున మహారాజశ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం పైన తెలిపిన దావా **ది.06-01-2025** వ సంIIకు వాయిదా వేసియున్నారు. కావున సదరు తేదీన ఉదయం గంII **10.30** నిIIలకు పై కోర్టు వారి ఎదుట హాజరు కావలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించడముతుందని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వేమూరి వి. ఆర్.సుబ్రమణ్యం
వాది తరపు అడ్వకేట్
అనపర్తి, తూర్పుగోదావరి జిల్లా
సెల్ : 9912946959

మహారాజశ్రీ పిఠాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.A.37/2024 in E.P.54/2023 in O.S.161/2021

Between:
వాసంశెట్టి బాబూరావు ...**D.H.R/Platintiff**
మరియు
వాసంశెట్టి మహాలక్ష్మి & తాతరావు మరియు ఇతరులు ...**JDR.S/Defendants**
To
JDRNO.1:-వాసంశెట్టి మహాలక్ష్మి & తాతరావు S/o.అప్పారావు, 55 సంIIలు, వ్యయసాయం, నక్కుళ్ళమ్మ గుడి వీధి, నవకంద్రవాడ, పిఠాపురం మండలం, కాకినాడ జిల్లా.
JDRNO.2:-వాసంశెట్టి సూరిబాబు S/o. అప్పారావు, 45సంIIలు, వ్యవసాయం, భారతి మెస్ వారి వీధి, గ్రామసచివాలయం నెం.1, దుర్గమ్మ గుడి, వలసపాకలు జంక్షన్, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జిల్లా.

పై నెంబరు EA.లో 1వ మరియు 2వ JDR లు అయిన వాసంశెట్టి మహాలక్ష్మి & తాతరావు మరియు వాసంశెట్టి సూరిబాబు అనే మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సదరు **E.A.37/2024** లో ఎన్నిసార్లు నోటీసులు పంపించిన సదరు నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ పిఠాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఉత్తర్వులు ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా మీరు **ది.07-01-2025** వ తేదీన ఉదయం **10.30** గంIIలకు పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ ఆక్షేపనలు ఏమైనా ఉన్నచో తెలియజేసుకొనవలసినదిగా ఇందు మూలముగా మీకు తెలియజేయడమైనది. మీరు అలా హాజరు కానిచో మీ పరోక్షమందు తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయుచున్నాను.
//By Order of the Hon'ble Prl.Junior Civil Judge Court Pithapuram//
G.Surya Prakash Rao
Advocate, Pithapuram
Cell.7013442337,9440584483

ప్రకటన

నా క్లయింటు తూర్పుగోదావరిజిల్లా, రాజమహేంద్రవరం, గాధాలమ్మ నగర్, డోర్‌నెం.88-3-5రు కాపురస్తులు (లేటు) చింతలపాటి సన్యాసిరాజు గారి కుమారుడు చింతలపాటి వి.ఎస్.ఎస్.ఆర్.ఆర్.రాజు గారు నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

నా క్లయింటు తన స్వాధీనంలోగల ఈదిగువ ఉదహరించిన దస్తావేజులు తన దగ్గర ఉద్యోగం చేస్తున్న గొట్టుముక్కల సురేష్‌కుమార్ రాజు గారికి ఇచ్చి జిరాక్సుకాపీలు తీయించమని అప్పగించగా, అవి పెద్దాపురం మెయిన్‌రోడ్డులో గల జిరాక్సు షాపులో జిరాక్సు కాపీలు తీసుకొని వస్తుండగా ఒరిజినల్ దాస్తావేజులు పడిపోయినవి. సదరు దస్తావేజులు ఎవరికైనా దొరికినయెడల నాకు గాని, నా క్లయింటుకు గాని అప్పగించ వలసినదిగా కోరుచున్నాను.

దస్తావేజులు వివరములు:-

1. ది.25-3-2013తేదీన రాజమండ్రి కాపురస్తులు జాస్తి సుబ్బారావు వగైరాలు రాజమండ్రి గాధాలమ్మనగర్ కాపురస్తులు (లేటు) చింతలపాటి రామరాజు గారి కుమారుడు చింతలపాటి సన్యాసిరాజు గారికి రాజమండ్రి మున్సిపల్ ఏరియాలో చేరిన పిడింగొయ్యి గ్రామం, డోర్.నెం.3-32రుకు చేర్చిన ప్లాటు నెం.50కు సంబంధించిన క్రియదస్తావేజు ద.నెం.**1872/2013.**

2. ది.27-10-2004తేదీన రాజమండ్రి కాపురస్తులు పేరిచర్ల శివరామరాజు గారి భార్య **పేరిచర్ల వెంకటరమణి** గార్కి భీమవరం గ్రామకాపురస్తులు గెడ సాయిపద్మిని గారు రాజమండ్రి గాధాలమ్మనగర్ డోర్.నెం.89-5-3రుకు చేర్చిన 12, 13 ప్లాట్లుకు సంబంధించిన క్రియదస్తావేజు ద.నెం.**7663/2004.**

3. ది.02-11-2018తేదీన విశాఖపట్నం గ్రామకాపురస్తురాలు పేరిచర్ల శివరామరాజు గారి భార్య **పేరిచర్ల వెంకటరమణి** గారు చింతలపాటి సన్యాసిరాజు గారి భార్య చింతలపాటి గిరిజ గారికి రాజమండ్రి కార్పొరేషన్ ఏరియాకు చెందిన రాజమండ్రి గాధాలమ్మనగర్ డోర్.నెం.89-5-3రుకు చేర్చిన 12, 13 ప్లాట్లుకు సంబంధించిన శెటిల్‌మెంటు రిజిష్టర్డు ద.నెం.**6192/2018.**

4. ది.1-12-2011తేదీన పశ్చిమ బెంగాల్ రాష్ట్రం, దుర్గాపూర్ గ్రామకాపురస్తులు చింతలపాటి వెంకట సత్య సూర్య రఘురామరాజు గారి భార్య చింతలపాటి రాధ గారికి రాజమండ్రి శ్యామలానగర్ కాపురస్తులు బిక్కిన వీరాస్వామి, బిక్కిన ఉషారాణి గార్లు రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా డోర్.నెం.88-3-5రుకు చేర్చిన ఆర్.ఎస్.నెం.365, 366, 367లలో గల 720చ.గ.లు ప్లాటునెంబర్లు 29, 30లకు చెందిన క్రియ దస్తావేజు ద.నెం.**7034/2011.**

5. ది.7-6-2008తేదీన రాజమండ్రి కాపురస్తులు బిక్కిన వీరాస్వామి వగైరాలు చింతలపాటి రామరాజు గారి కుమారుడు చింతలపాటి సన్యాసిరాజు గారికి రాజమండ్రి మున్సిపల్ ఏరియాకు చెందిన డోర్.నెం.89-6-5రుకు సమీపంన గల ఆర్.ఎస్.నెం.367రు చేర్చిన ప్లాటు నెం.16కు సంబంధించిన క్రియదస్తావేజు ద.నెం.**3171/2008.**

6. ది.25-11-11తేదీన రాజమండ్రి కాపురస్తులు బిక్కిన జగదీష్‌బాబు రాజమండ్రి కాపురస్తులు చింతలపాటి రామరాజు గారి కుమారుడు చింతలపాటి సన్యాసిరాజు గారికి రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా గాధాలమ్మ ఏరియాకు చెందిన డోర్.నెం.88-3-5రుకు చేర్చిన ప్లాటు నెం.34, 35, 36లకు సంబంధించిన క్రియదస్తావేజు ద.నెం.**6908/2011.**

7. ది.28-6-2005తేదీన రాజమండ్రి కాపురస్తులు చిట్టూరి చంద్రం గారి కుమార్డు చిట్టూరి వెంకట పుల్లేశ్వరరావు విశాఖపట్నం కాపురస్తురాలు పేరిచర్ల శివరామరాజు గారి భార్య **పేరిచర్ల వెంకటరమణి** గారికి రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా ఆర్.ఎస్.నెం.365, 366, 376లలో గల ప్లాటు నెం.31, 32, 33లకు సంబంధించిన క్రియ దస్తావేజు ద.నెం.**5819/2005.**

8. ది.27-10-2004తేదీన పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం గ్రామకాపురస్తులు గడా సురేష్‌కుమార్ గారి భార్య గడా సాయి పద్మిని శ్రీమతి మరియు శ్రీ చింతలపాటి రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ తరుపున ఛీఫ్ ట్రస్టీ చింతలపాటి సన్యాసిరాజు గారికి రాజమండ్రి గాధాలమ్మనగర్ సమీప డోర్.నెం.89-5-3రుకు చేర్చిన ప్లాటు నెం.14కు సంబంధించిన క్రియ దస్తావేజు ద.నెం.**7712/2004.**

9. ది.03-01-2019తేదీన చింతలపాటి వి.ఎస్.ఎస్.ఆర్.ఆర్.రాజు గారు **పేరిచర్ల వెంకటరమణి** వగైరాలకు శ్రీనివాసా ఫెర్రో ఎలాయిస్ తరుపున, గిరిజా స్మెల్టర్స్ తరుపున, గాయత్రి మినరల్స్ తరుపున దాస్తవేజులు డిపోజిట్ చేసి తనఖా పెట్టిన దస్తావేజు నెం.**122/2019.**

(వేదుల సుబ్రహ్మణ్యం)
అడ్వకేట్, పెద్దాపురం,
సెల్‌నెం.90526 99989